## క్లుప్తంగా

### ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న కళాకారులు

సరుబుజ్జిలి: ప్రజలు ఆర్థిక వ్యవహారాలు చేసే సమయంలో మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సీఎఫ్ఎల్ మోటివేటర్ సీహెచ్ వెంకటేష్ అన్నారు. ఆర్బీఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టీ ఆధ్వర్యంలో బొప్పపాం గ్రామంలో ఉపాధి హామీ పథకం వేతనదారులకు ఆర్థిక అక్షరాస్యతపై సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా శుక్రవారం అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురికాకుండా టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్లు చేయాలని సూచించారు. కళాబృందం సభ్యులు శంకరరావు, కృష్ణారావు, లక్ష్మి పాల్గొన్నారు.

### ఓటు హక్కును వినియోగించుకోండి

మెళియాపుట్టి: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు ఓటర్ స్లిప్పులు, ఐడీ కార్డులు అందజేశామని ఎంపీడీవో పడాల చంద్రకుమారి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13వతేదీన టెక్కలి సబ్‌కలెక్టర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరగనున్న పోలింగ్‌లో ఓటు హక్కును సభ్యులు విధిగా వినియోగించుకోవాలని కోరారు.

### అప్పలనాయుడు మృతికి సంతాపం

పోలాకి: వైఎస్సార్‌సీపీ నాయకుడు, విశ్రాంత సర్వేయర్ తమ్మినేని అప్పలనాయుడు మృతి పార్టీకి తీరని లోటని జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. ఆయన మృతిపట్ల సంతాపం తెలియజేశారు. సత్రవుపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన అంత్యక్రియల్లో నాయకులతో కలిసి పాల్గొని నివాళులర్పించారు. అప్పలనాయుడు భార్య వెంకటరత్నం ప్రస్తుతం డీఎల్‌పురం సర్పంచ్‌గా కొనసాగుతున్నారు.

### యువతి అదృశ్యంపై ఫిర్యాదు

నరసన్నపేట: స్థానిక హనుమాన్‌నగర్‌కు చెందిన యువతి (23) అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందని నరసన్నపేట ఎస్సై వై.సింహాచలం శుక్రవారం తెలిపారు. గురువారం ఉదయం వాకింగ్ కోసం అని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన యువతి ఇంత వరకూ తిరిగి రాలేదని.. బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదని ఫిర్యాదులో ఆమె తల్లి పేర్కొన్నట్టు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

### బమ్మిడి పంచాయతీ కార్యదర్శికి మెమో

కొత్తూరు: బమ్మిడి గ్రామ సచివాలయం పంచాయతీ కార్యదర్శి షేక్ ఆసిఫ్‌కు మెమో జారీ చేశామని ఎంపీడీవో పావని శుక్రవారం తెలిపారు. సెలవు పెట్టకుండానే విధులకు గైర్హాజరు కావడం, దినపత్రికల బిల్లులు సకాలంలో అప్‌లోడ్ చేయకపోవడంతో మెమో జారీ చేసినట్టు పేర్కొన్నారు.

### హెల్మెట్ వినియోగం తప్పనిసరి


హెల్మెట్ ధరించాలని యువకులకు సూచిస్తున్న ఎస్సై కామేశ్వరరావు

పాతపట్నం: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కచ్చితంగా పెట్టుకొని ప్రయాణించాలని పాతపట్నం ఎస్సై ఎస్.కామేశ్వరరావు సూచించారు. పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఏఎస్సై సింహాచలం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### అందరి సహకారంతో మండలాభివృద్ధి


మాట్లాడుతున్న ఎంపీపీ మేనక

హిరమండలం: అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మండలాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపీపీ తూలుగు మేనక చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఆమె అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. అనంతరం శాఖల వారీగా ప్రగతిపై ఆయా అధికారులతో సమీక్షించారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు తూలుగు తిరుపతిరావు, వైస్ ఎంపీపీలు వైకుంఠరావు వి.సావిత్రి, జెడ్పీటీసీ సభ్యుడు పి.బుచ్చిబాబు, ఎంపీడీవో, బి.శైలజ, తహసీల్దార్ బి.మురళీమోహన్ పాల్గొన్నారు.

# సుధాకర్, రామారావులను గెలిపించాలి

● పట్టభద్రులు, స్థానిక సంస్థల ఓటర్లకు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్ పిలుపు


జలుమూరు: ప్రచారం చేస్తున్న కృష్ణదాస్


హిరమండలం: మర్రిగూడలో నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి తదితరులు

జలుమూరు:

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌తోపాటు స్థానిక సంస్థల అభ్యర్థి నర్తు రామారావును గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శుక్రవారం జలుమూరులో పట్టభద్రుల మద్దతు కోరిన అనంతరం ప్రచారం నిర్వహించి మాట్లాడారు. విశాఖ రాజధాని అయితే ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు తిరుగు ఉండదన్నారు. ప్రచారంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

**కుట్రలు నమ్మవద్దు**

నరసన్నపేట: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పేరుతో ప్రభుత్వంపై బురద జల్లడానికి ప్రతిపక్ష పార్టీతో పాటు కొన్ని వ్యతిరేక శక్తులు కుట్రలు చేస్తున్నాయని.. ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నరసన్నపేటలోని పలు ప్రైవేటు స్కూల్స్, కళాశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులతో సమావేశమై ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పచ్చ పార్టీల నాయకుల విమర్శలు నమ్మవద్దన్నారు.

ఆమదాలవలస: సుధాకర్‌కు మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్ కోరారు. మెట్టక్కివలస, ఊసవానిపేట, సొట్టవానిపేట తదితర గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బూర్జ: సుధాకర్‌కు మద్దతుగా పార్టీ సీనియర్ నాయకుడు కోట గోవిందరావు సింగన్నపాలెం, ఓవీపేట, ఉప్పినివలస, వైకుంఠపురంలో ప్రచారం చేశారు. ఓటర్ పేరు, పోలింగ్ కేంద్రం అడ్రస్, పోలింగ్ బూత్ నంబర్‌తో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే తోటవాడ గ్రామ పంచాయతీ పరిధిలో జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు కర్నేన నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, మండల కన్వీనర్ల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

**సుధాకర్ విజయం తథ్యం:ఎమ్మెల్యే రెడ్డి శాంతి**

హిరమండలం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్ విజయం తథ్యమని పాలకొండ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి మర్రిగూడ సచివాలయ పరిధిలోని గిరిజన గూడల్లో ప్రచారం చేపట్టారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. సుధాకర్ గెలుపు ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. విశాఖ పరిపాలన రాజధానిగా ముందుకు తీసుకెళ్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, ఎంపీటీసీ సభ్యులు గంగాధర్‌రావు, సర్పంచ్‌లు రెడ్డి రామారావు, టి.మురళీకృష్ణ, ఈగల చిన్నారావు, వి.బాలరాజు పాల్గొన్నారు.

పాతపట్నం: పాతపట్నం, అచ్చుతాపురం గ్రామల్లో ఎమ్మెల్యే పర్యటించి సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఏఎంసీ చైర్మన్ కె.అర్జునుడు, వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, నాయకులు ఏనుగుతల సూర్యం, చీకటి పద్మరాజు, గోకవలస రాము, టంకాల సుధాకర్, మజ్జి వరదరాజులు పాల్గొన్నారు.

కొత్తూరు: మండల కేంద్రం కొత్తూరులో సుధాకర్‌కు మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారం చేశారు. పట్టభద్రులను కలిసి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, సర్పంచ్ పడాల కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యులు గండివలస రత్నకుమారి, వనము లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, మండల సచివాలయం కన్వీనర్ కామక త్రినాథరావు, నాయకులు లోతుగెడ్డ జనార్దనరావు గండివలస ఆనందరావు పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేట: మండల కేంద్రంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విశాఖపట్నం పరిపాలన రాజధానిగా ఏర్పాటు చేయటం వలన ఎన్నో దశాబ్దాలుగా వెనుకబడి ఉన్న శ్రీకాకుళం జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, తొత్తడి మురళీకృష్ణ, ముగడ జనార్దన, ముద్దాడ లక్ష్మణరావు ఉన్నారు.

మెళియాపుట్టి: మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రోజు సమీపించడంతో గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రచారం ముమ్మరం చేశారు. తమ పార్టీ బలపర్చిన సుధాకర్, నర్తు రామారావులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సారవకోట: సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా పార్టీ నాయకుడు బొంగు కొండయ్య బొంతు గ్రామం, చిన్నకిట్టాలపాడు సచివాలయంలో ఉద్యోగులు, పట్టభద్రులను కలిసి ఓటు వేయాలని కోరారు.


నరసన్నపేట: ఉర్లాంలో ఉపాధ్యాయులకు ప్రచార పత్రాలు అందజేస్తున్న నాయకులు


ఆమదాలవలస: మెట్టక్కివలసలో ప్రచారం చేస్తున్న రమేష్‌కుమార్


బూర్జ: ఓవీపేటలో ప్రచారం చేస్తున్న గోవిందరావు


సారవకోట: చిన్నకిట్టాలపాడులో ప్రచారం చేస్తున్న దృశ్యం


నరసన్నపేట: స్థానిక సంపత్ సాయి జూనియర్ కళాశాలలో ప్రచారం చేస్తున్న కృష్ణదాస్


పాతపట్నం: అచ్చుతాపురంలో ఓటర్లకు కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డిశాంతి


బూర్జ : తోటవాడలో ప్రచారం చేస్తున్న నాయకులు


మెళియాపుట్టి: పెద్దపద్మాపురంలో ఓటు అభ్యర్థిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య

# మదీనాబాబాను దర్శించుకున్న స్పీకర్ సీతారాం


ప్రార్థన చేస్తున్న తమ్మినేని సీతారాం దంపతులు

గార: కళింగపట్నం మదీనాబాబాను అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం సతీసమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన దంపతులకు ముజావర్లు ప్రత్యేకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్పీకర్ ఆయన మాట్లాడుతూ బాబా దర్శనం ఆనందం కలిగించిందన్నారు.

# నవధాన్యాల సాగుపై అవగాహన

సారవకోట: చీడిపూడి, గుమ్మపాడు రైతు భరోసా కేంద్రాల పరిధిలో ప్రకృతి వ్యవసాయ శాఖ ఆర్‌టీవో హేమసుందర్ నవధాన్యాల సాగుపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. నవధాన్యాలు పండించడం వలనభూమి ఎలా సారవంతం అయ్యే విధానం, దాని వలన రైతులకు చేకూరే ప్రయోజనాలను వివరించారు. రైతులు ఒకే రకమైన పంట వేసేందుకు ఆసక్తి చూపిస్తుండడంతో నేల సారం తగ్గిపోతోందన్నారు. వరితో పాటు అపరాలు సాగు చేయాలన్నారు. సిబ్బంది రమణ, శోభన్‌బాబు, సంజీవరావు, జ్యోతమ్మ, మోహన్ ఉన్నారు.

**నవధాన్యాల సాగుతో భూమి సారవంతం**

కొత్తూరు: దమ్ములకు ముందు పొలాల్లో నవధాన్యాలు సాగు చేయడం ద్వారా పంటలు ఆరోగ్యకరంగా ఉండటంతో పాటు భూసారం పెరుగుతోందని ప్రకృతి వ్యవసాయం కొత్తూరు వ్యవసాయ సబ్ డివిజన్ యాంకర్ బాబాజీ అన్నారు. నవధాన్యాల సాగుపై సిరుసువాడలో సర్పంచ్ వి.పోలినాయుడు ఆధ్వర్యంలో రైతులతో కలిసి అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రసాయన ఎరువులకు స్వస్తి పలికి ప్రకృతి వ్యవసాయంపై ప్రతి రైతు దృష్టి సారించాలన్నారు. ఎంటీ సూర్యనారాయణ పాల్గొన్నారు.


నవధాన్యాల సాగుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం


ర్యాలీ చేస్తున్న దృశ్యం

## లింగ వివక్షను అరికడదాం

జలుమూరు: లింగ వివక్షను అరికట్టాలని జలుమూరు పీహెచ్‌సీ వైద్యాధికారి చల్ల వంశీ కృష్ణ అన్నారు. ఆడపిల్లలు ఇంటికి ముద్దు, మహిళలు పూజించిన చోట దేవతలు కొలవై ఉంటారన్నారు. బేటీ పచావో .. బేటి పడావో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. అనంతరం జాతీయ డీవార్మింగ్‌పై ఆశ కార్యకర్తలతో సమావేశమయ్యారు. సీహెచ్‌వో పద్మావతి, హెచ్ఎస్ రాజులు, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది ఉన్నారు.


ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

## సుదర్శన్ కుటుంబానికి పరామర్శ

బూర్జ: ఇటీవల హత్యకు గురైన నీలాదేవిపురం గ్రామానికి చెందిన జమ్మాన సుదర్శన్ కుటుంబ సభ్యులను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా దళిత సంఘాల జేఏసీ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సుదర్శన్‌ను హతమార్చిన నిందితులందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల దళితులపై జరుగుతున్న దాడులపై ఈ నెల 17న శ్రీకాకుళం అంబేడ్కర్ విజ్ఞాన మందిరంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. పరామర్శలో సామాజిక న్యాయ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్య దర్శి డి.గణేష్, కేఎన్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్క కృష్ణయ్య తదితరులున్నారు.

## రబీ వరికి సాగునీటి కష్టాలు


ఇంజిన్లతో నీటిని మళ్లిస్తున్న దృశ్యం

సారవకోట:

మండలంలో రబీ వరి సాగు చేస్తున్న రైతులు ప్రస్తుతం సాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. అధిక విస్తీర్ణం ఉన్న రంగసాగరంలో నీరు ఉంటుందనే ఆశతో సారవకోట, జగ్గయ్యపేట, బురుజువాడ, కొత్తూరు, అగదల, రైవాడ తదితర గ్రామాల్లో రైతులు భారీగా నాట్లు వేశారు. అయితే రంగసాగరంలో నీరు అడుగంటడంతోపాటు చుట్టు పక్కల చెరువుల్లో నీరు లేక పోవడంతో వరిచేలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. దీంతో శుక్రవారం మండల కేంద్రంలోని శివరామ పాత్రుని కోనేరు నుంచి ఇంజిన్లతో పొలాలకు నీటిని మళ్లించగా.. మరికొంతమంది ట్యాంకర్లతో నీటిని తీసుకొని వెళ్లి పంటను కాపాడుకునే ప్రయత్నం చేశారు.

## దుకాణాల్లో తనిఖీలు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ చెంచెలు వినియోగిస్తే చర్యలు తప్పవని కమిషనర్ ఎస్.రమేష్ హెచ్చరించారు. శుక్రవారం ఇచ్ఛాపురంలోని పలు దుకాణాల్లో తనిఖీ చేపట్టారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సామగ్రి కలిగి ఉన్న దుకాణదారులకు రూ.900 జరిమానా విధించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌చార్జి ఉపేంద్ర, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి


పాతపట్నం: సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ బిజిలి పుల్లాయ్

పాతపట్నం: పాతపట్నం మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయం వద్ద రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బూరగాం సర్పంచ్ బిజిలి పుల్లాయ్ మాట్లాడుతూ.. భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పూలే పనిచేశారని, రచయితగా సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన వ్యక్తి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో నీలమణిదుర్గ ఆలయ ధర్మకర్త ప్రహ్లాద పుల్లాయ్, జ్ఞానేశ్వరీ, అరుణ్ కుమార్, బీమసేనా పండా, రామరాజు, సుభాష్ ప్రధాన్, మురళీమోహన్, బి.రవి పాల్గొన్నారు.

# డీ వార్మింగ్‌డేను విజయవంతం చేయాలి


పాతపట్నం: వైద్యులకు అల్బెండజోల్ మాత్రలను అందజేస్తున్న ఎంపీడీవో జయంత్‌ప్రసాద్

బూర్జ: ఈ నెల 14వ తేదీన నిర్వహించే డీ వార్మింగ్ డేను విజయవంతం చేయాలని గుత్తావల్లి, బూర్జ పీహెచ్‌సీల వైద్యాధికారులు డాక్టర్ ఎ.రమ్య, డాక్టర్ జి.రాజశేఖర్ కోరారు. బూర్జలోని ఎంఈఓ కార్యాలయంలో పాఠశాలల హెచ్‌ఎంలు, హెల్త్ సూపర్ వైజర్లు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలతో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సరుబుజ్జిలి: నేషనల్ డీవార్మింగ్ డే సందర్భంగా నెల 14న పంపిణీ చేయనున్న నులిపురుగుల మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో పీవీ మురళీమోహన్‌కుమార్ అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆరోగ్యసిబ్బందితో అవగాహనా సమావేశం నిర్వహించారు.

పాతపట్నం: డీ వార్మింగ్ డే సందర్భంగా ఈ నెల 14న పంపిణీ చేయనున్న నులిపురుగుల నివారణ మాత్రలు అల్బెండజోల్‌ను పిల్లలకు విధిగా వేయించేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ పి.జయంత్‌ప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బైదలాపురం, గంగువాడ పీహెచ్‌సీ వైద్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. అనంతరం వైద్యులకు అల్బెండజోల్ మాత్రలను ఎంపీడీవో అందజేశారు. వైద్యులు శ్రీధర్, శివలు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

బూర్జ: తోటవాడ గ్రామంలో కొల్లివలస పశు వైద్యాధికారి డాక్టర్ గోపాశిన వెంకటరావు ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు శుక్రవారం టీకాలు వేశారు. జీవాలకు, పశువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఈ నెల ఒకటి నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వైద్యాధికారి చెప్పారు. మండలంలో ఇప్పటివరకు 1650 పశువులకు టీకాలు వేశామన్నారు. పాడి రైతులు విధిగా తమ జీవాలకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు పాల్గొన్నారు.

**వ్యాధి నివారణే లక్ష్యం**

జలుమూరు: గాలికుంటు వ్యాధి నివారణే లక్ష్యంగా గ్రామాలలో ముమ్మరంగా పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని పశుసంవర్ధక శాఖ ఏడీ ఎం.లోకనాథం అన్నారు. కొండపోలవలస గ్రామంలో 130 పశువులకు టీకాలు వేశారు. ఇప్పటివరకూ మండలంలో 1975 పశువులకు టీకాలు వేశామన్నారు. కార్యక్రమంలో వైద్యుడు పట్ట సంతోష్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.


జలుమూరు: పశువుకు టీకా వేస్తున్న సిబ్బంది


బూర్జ: పశువుకు టీకా వేస్తున్న డాక్టర్ వెంకటరావు

# చల్లవానిపేటలో ప్రభుత్వ స్థలాల కబ్జా!


ఈశ్వరప్ప కోనేరు గట్టును ఆక్రమించిన దృశ్యం

జలుమూరు: చల్లవానిపేటలో విలువైన స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. అయితే వీటిని నివారించాల్సిన అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఒక వైపు లింగాలవలస రెవెన్యూ పరిధి.. మరో వైపు చల్లవానిపేట పంచాయతీ కావడంతో ఇటు రెవెన్యూ, అటు పంచాయతీ అధికారులు ఈ విషయం తమ పరిధిలోకి రాదంటూ తప్పించుకుంటున్నారు. దీంతో అక్రమణదారులు రెచ్చిపోతున్నారు. చెరువుగట్లతోపాటు చిన్న చిన్న బందలు సైతం మట్టి, గడ్డి కుప్పలు వేసి యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారు. చల్లవానిపేట జంక్షన్‌లో అటు కోటబొమ్మాళి వైపుతోపాటు జలుమూరు గ్రామం వైపు ఆక్రమణలు జోరుగా సాగుతున్నాయి. ఈశ్వరప్ప కోనెరు గర్భాన్ని మట్టితో కప్పేసి దుకాణాలను పెడుతున్నారు. ఆక్రమణల విషయాన్ని తహసీల్దార్ బి.సత్యం వద్ద ప్రస్తావించగా ఆక్రమణలు జరుగుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆర్ఐ, వీఆర్వోలను పంపించి 6ఏ నోటీసులు ఇచ్చి ఆక్రమణలు తొలగిస్తామన్నారు.